

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** అయోధ్య రామాలయంలో జనవరి 22న బాలరాముడు కొలువు దీరాడు. కృష్ణశిలతో రూపొందిన ఈ మూర్తిని మలచిన శిల్పి ఎవరు?

**2** దాదాపు 50 ఏండ్ల వరకు రీచార్జి కానీ, మెయింటెనెన్స్ కానీ అవసరం లేకుండా న్యూక్లియర్ బ్యాటరీల గురించి వార్తలు వచ్చాయి. వాటిని ప్రాథమికంగా అభివృద్ధి చేసినట్టు ప్రకటించిన చైనా సంస్థ ఏది?

**3** ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఓ భారతీయ ఆటగాడు 35 ఏండ్ల తర్వాత తొలిసారిగా ఓ సీడెడ్ ఆటగాడిని ఓడించి రెండో రౌండ్‌లో ప్రవేశించి వార్తల్లో నిలిచాడు. ఆ ఘనత సాధించిన క్రీడాకారుడు ఎవరు?

**4** అగ్రశ్రేణి చదరంగ క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్ రేటింగ్ 2748 పాయింట్లను అధిగమించి, 2748.3 పాయింట్లతో చెస్‌లో భారతదేశంలో మొదటి ర్యాంకర్‌గా అవతరించిన తమిళనాడు క్రీడాకారుడు ఎవరు?

**5** రోజురోజుకూ రాత్రిళ్లు కాంతి కాలుష్యం ఎక్కువైపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశంలో తొలిసారిగా ఒక పులుల సంరక్షణ కేంద్రాన్ని ‘డార్క్ స్కై పార్క్’ (రాత్రిళ్లు కృత్రిమ కాంతి లేనిది)గా ప్రకటించారు. ఆ టైగర్ రిజర్వ్ ఏది?

**6** భారతదేశంలో 83,000 కోట్ల రూపాయల విలువైన మెగా ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థను సృష్టించడానికి రెండు వినోద రంగ దిగ్గజ సంస్థలు రెండేండ్ల కింద కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇటీవల రద్దు చేసుకున్నాయి. ఆ సంస్థలు ఏవి?

**7** అండర్ -19 కూచ్ బిహార్ ట్రోఫీ ఫైనల్‌లో కర్ణాటక జట్టు ఆటగాడు ప్రఖర్ (400 పరుగులు) సెంచరీ నమోదు చేశాడు. ఈ టోర్నీ ఫైనల్లో 400కు పైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సాధించిన ఆ బ్యాటర్ ఎవరు?

**8** ప్రతిష్ఠాత్మక జాన్ హాప్‌కిన్స్ సెంటర్ ఫర్ టాలెంటెడ్ యూత్ 90 దేశాలకు చెందిన 16 వేల మంది విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించింది. వీటి ఆధారంగా ప్రపంచంలో అత్యంత తెలివైన విద్యార్థుల జాబితాలో చోటు దక్కించుకున్న భారత సంతతి అమెరికా బాలిక?

**9** జపాన్ గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రయోగించిన స్పేస్‌క్రాఫ్ట్ ఒకటి చంద్రుడి మీద అడుగుపెట్టింది. దీంతో ఈ ఘనత సాధించిన ఐదో దేశంగా అవతరించింది. చంద్రుడి మీద అడుగిడిన జపాన్ ల్యాండర్ పూర్తి పేరు?

**10** టైటానిక్‌తో పోలిస్తే ఐదు రెట్లు పెద్దదైన ఓ అత్యంత విలాసవంతమైన నౌక జనవరి 27న అమెరికాలోని మియామి నుంచి ప్రయాణానికి సిద్ధమైంది. 20 అంతస్తులు కలిగిన ఆ నౌక పేరేంటి?





















## జవాబులు

1. అరుణ్ యోగిరాజ్
2. బీటావోల్ట్ టెక్నాలజీ తయారుచేసిన బీబీ100
3. సుమిత్ నాగల్ (రమేశ్ కృష్ణన్ 1989లో మూడో రౌండ్ వరకు వెళ్లగలిగాడు)
4. రమేశ్‌బాబు ప్రజ్ఞానంద
5. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో విస్తరించిన పెంచ్ టైగర్ రిజర్వ్
6. సోనీ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు
7. ప్రఖర్ చతుర్వేది (404 నాటౌట్)
8. ప్రీషా చక్రవర్తి
9. స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ (ఎస్ఎల్ఐఎం)
10. ఐకాన్ ఆఫ్ ద సీస్